


**అభిషిక్తుడు**

**మూల వాక్యము : మత్తయి 26 : 63** అందుకు ప్రధానయాజకుడు ఆయనను చూచి నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుమని జీవముగల దేవుని తోడని నీకు ఆనబెట్టుచున్నాననెను. అందుకు యేసు – నీ వనట్టే.

**క్రీస్తు అనగా అభిషిక్తుడు అనగా అభిషేకము నొందినవాడని అర్థం. ఒక ప్రత్యేకమైన పని కొరకు పిలువబడి, ప్రత్యేకపరచబడి, ప్రతిష్ఠచేయబడి దేవుని ఆత్మ చేత నింపబడి ఆ ప్రత్యేకమైన పనిని చేయుట కొరకే జీవించువాడని పరిశుద్ధ గ్రంథం మనకు బోధిస్తుంది. ఆనాటి యూదులు మరియు యూదేతరులు కూడ క్రీస్తు అనబడిన మెస్సీయ వచ్చునని ఆయన కొరకు కనిపెట్టుచుండినవారు.**

**యోహాను 4 : 25,26** ఆ స్త్రీ ఆయనతో క్రీస్తనబడిన మెస్సీయ వచ్చునని నేనెరుగుదును; ఆయన వచ్చునప్పుడు మాకు సమస్తమును తెలియజేయునని చెప్పగా. [26] యేసు – నీతో మాటలాడుచున్న నేనే ఆయనని ఆమెతో చెప్పెను.

## పరిశుద్ధ గ్రంథములో పేర్కొనబడిన అభిషిక్తులు :

**1. అభిషిక్తుడైన యాజకుడు : లేవీ 4:3** ప్రజలు అపరాధులగునట్లు అభిషిక్తుడైన యాజకుడు పాపము చేసిన యెడల, తాను చేసిన పాపమునకై నిర్దోషమైన కోడె దూడను యెహోవాకు పాపపరిహారార్థ బలిగా అర్పింపవలెను.

**2. అభిషిక్తుడైన రాజు: 1 సమూయేలు 24:6** ఇతడు యెహోవా చేత అభిషేకము నొందినవాడు గనుక యెహోవా చేత అభిషిక్తుడైన నా ప్రభువునకు నేను ఈ కార్యము చేయను, యెహోవాను బట్టి అతని నేను చంపను అని తన జనులతో చెప్పెను.

**3. అభిషిక్తుడైన ప్రవక్త : 1 రాజులు 19 : 16** ఇశ్రాయేలు వారిమీద నింషీకుమారుడైన యెహూకు పట్టాభిషేకము చేయుము; నీకు మారుగా ప్రవక్తయైయుండుటకు ఆబేల్మెహోలావాడైన షాపాతు కుమారుడైన ఎలీషాకు అభిషేకము చేయుము.

## దేవుడు తన అభిషిక్తుల పట్ల ఎలాంటి కార్యాలు చేస్తాడు?

**1. అభిషిక్తుని రక్షించును: కీర్త 20:6** యెహోవా తన అభిషిక్తుని రక్షించునని నాకిప్పుడు తెలియును రక్షణార్థమైన తన దక్షిణ హస్తబలము చూపును తన పరిశుద్ధాకాశములో నుండి అతని కుత్తరమిచ్చును.

**హబక్కూకు 3:13** నీ జనులను రక్షించుటకు నీవు బయలుదేరుచున్నావు నీవు నియమించిన అభిషిక్తుని రక్షించుటకు బయలుదేరుచున్నావు దుష్టుల కుటుంబికులలో ప్రధానుడొకడుండకుండ వారి తలను మెడను ఖండించి వారిని నిర్మూలము చేయుచున్నావు.

**2. అభిషిక్తునికి రక్షణ దుర్గము: కీర్త 28:8** యెహోవా తన జనులకు ఆశ్రయము ఆయన తన అభిషిక్తునికి రక్షణ దుర్గము.

**3. అభిషిక్తుని కొరకు దీపము సిద్ధపరచువాడు: కీర్త 132:17** అక్కడ దావీదునకు కొమ్ము మొలవజేసెదను నా అభిషిక్తుని కొరకు నేనచ్చట ఒక దీపము సిద్ధపరచియున్నాను.

**4. అధిక బలము కలుగజేయును : 1 సమూయేలు 2 : 10** యెహోవాతో వాదించువారు నాశనమగుదురు.

పరమండలములోనుండి ఆయన వారిపైన ఉరుమువలె గర్జించును లోకపు సరిహద్దులలో నుండువారికి ఆయన తీర్పు తీర్చును తాను నియమించిన రాజునకు ఆయన బలమిచ్చును తాను అభిషేకించినవానికి అధిక బలము కలుగజేయును.

**5. 2 సమూయేలు 22 : 15** తన బాణములను ప్రయోగించి శత్రువులను చెదరగొట్టెను మెరుపులను ప్రయోగించి వారిని తరిమివేసెను యెహోవా గద్దింపునకు తన నాసికారంధ్రముల శ్వాసము వడిగా విడువగా ఆయన గద్దింపునకు ప్రవాహముల అడుగుభాగములు కనబడెను

**అభిషిక్తులైనవారి విషయములో మనము ఎలా ప్రవర్తించాలి?**

**1. అభిషిక్తులను నిందించకూడదు : కీర్తన 89 : 51** యెహోవా, అవి నీ శత్రువులు చేసిన నిందలు నీ అభిషిక్తుని నడత మీదవారు మోపుచున్న నిందలు.

**2. అభిషేకించిన వారిని శపించకూడదు : 2 సమూయేలు 19 : 21** అంతట సెరూయా కుమారుడగు అబీషై – యెహోవా అభిషేకించినవానిని శపించిన యీ షిమీ మరణమునకు పాత్రుడు కాడా అని యనగా.

**3. అభిషేకించినవారిని ముట్టకూడదు : 1 దిన 16 : 21** నేను అభిషేకించినవారిని ముట్టవలదనియు నా ప్రవక్తలకు కీడుచేయవద్దనియు సెలవిచ్చి.

**4. అభిషేకించినవారిని చంపకూడదు : 1 సమూయేలు 24 : 10** ఆలోచించుము; ఈ దినమున యెహోవా నిన్ను ఏలాగు గుహలో నాచేతికి అప్పగించెనో అది నీ కండ్లార చూచితివే; కొందరు నిన్ను చంపుమని నాతో చెప్పినను నేను నీయందు కనికరించి – ఇతడు యెహోవా చేత అభిషేకము నొందినవాడు గనుక నా యేలినవాని చంపనని నేను చెప్పితిని.

**1 సమూయేలు 26 : 9** దావీదు – నీవతని చంపకూడదు, యెహోవా చేత అభిషేకము నొందినవానిని చంపి నిర్దోషియగుట యెవనికి సాధ్యము?

**అభిషిక్తులు పాపము చేసే అవకాశం ఉన్నదా?**

**లేవీ 4 : 3** ప్రజలు అపరాధులగునట్లు అభిషిక్తుడైన యాజకుడు పాపము చేసిన యెడల, తాను చేసిన పాపమునకై నిర్దోషమైన కోడె దూడను యెహోవాకు పాపపరిహారార్థ బలిగా అర్పింపవలెను.

**అభిషిక్తులు పాపము చేస్తే దేవుడేమి చేస్తాడు?**

**1. అధికకోపము చూపిస్తాడు : కీర్త 89 : 38** ఇట్లు సెలవిచ్చియుండియు నీవు మమ్ము విడనాడి విసర్జించి యున్నావు నీఅభిషిక్తుని మీద నీవు అధికకోపము చూపియున్నావు.

**2. విముఖుడౌతాడు : కీర్త 132 : 10** నీ సేవకుడైన దావీదు నిమిత్తము నీ అభిషిక్తునికి విముఖుడవై యుండకుము.

**2 దిన 6 : 42** దేవా యెహోవా, నీవు నీచేత అభిషేకము నొందిన వానికి పరాఙ్ముఖుడవై యుండకుము, నీవు నీ భక్తుడైన దావీదునకు వాగ్దానము చేసిన కృపలను జ్ఞాపకము చేసికొనుము.

**పేతురు సాక్ష్యము – ఈయన దేవుని కుమారుడైన క్రీస్తు : మత్తయి 16:16** అందుకు సీమోను పేతురు నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను.

**<u>ముగింపు :</u>** నజరేయుడైన యేసే క్రీస్తయి యున్నాడని రుజువు పరచటానికి అపోస్తలులు ఆదిమ క్రైస్తవ సంఘం ఎంతగానో పోరాడారు. దేవుడు కొలతలేకుండా ఆత్మను అనుగ్రహించిన యేసయ్య లోకపాపములన్నిటిని మోసికొని పోవుదేవుని గొఱ్ఱెపిల్లయైన యేసయ్య సిలువ శ్రమలకు అప్పగించబడినప్పుడు తన అభిషిక్తులకు హాని చేయకూడదని ఖండితముగా హెచ్చరించిన తండ్రి మన రక్షణార్థం ఆయనను మరణానికి అప్పగించారు. గనుక ఆ అభిషిక్తుని కొరకు మనము ఈ లోకంలో సాక్షులుగా బ్రతుకుదాం.

అలాంటి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక.